క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో నేడు(సోమవారం) ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏటూరునాగారం టౌన్‌లో 11 కేవీకి తగులుతున్న చెట్టు కొమ్మలను నరికివేయడం జరుగుతుందని దీంతో సరాఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆర్థిక సాయం



ఏటూరునాగారం: మండల కేంద్రానికి చెందిన శీలం బాలమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు పరామర్శించి 50 కేజీల బియ్యం, రూ.3 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ముక్కెర లాలయ్య, శ్రీనివాస్, గంపలశివ, వేణుగోపాల్, సులేమాన్, రాంబాబు, రవి పాల్గొన్నారు.

కొబ్బరిచెట్టుపై పడిన పిడుగు



మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని ఆరెపల్లిలో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. ఈ క్రమంలో మండల కేంద్రానికి చెందిన వెల్దండి చంద్రబోస్ ఇంటి వద్ద గల కొబ్బరి చెట్టు పైన పిడుగు పండింది. ఆ సమయంలో చెట్టు కింద ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు.

తస్మాత్ జాగ్రత్త!



కాళేశ్వరం: రూ.100 నోటు నిజమైనదా కాదా అని ఆలోచించాల్సిన అవసరం ఉంది. అందుకే అంతా తస్మాత్ జాగ్రత్త అంటున్నారు. అచ్చం రూ.100 అసలు నోట్ల లాగే కనిపించిన 'చిల్డ్రన్స్ బ్యాంక్' అని నకిలీ నోటకు సంబంధించిన పేరు దానిపై ప్రచురించబడి ఉంది. శనివారం కూరగాయల మార్కెట్లో విచ్చలవిడిగా అమాయకులను ఆసరాగా చేసుకుని నకిలీ దందా చెలామని జరిగిందని పలువురు వాపోయారు. ఈ విషయం తెలుపడానికి వ్యాపారస్తులు, చిరువ్యాపారులు కూడా ఎవరూ ముందుకు రావడం లేదు. దీనిపై ఎవరూ చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులు కోరుతున్నారు.

అధికారులపై ఎంపీపీ ఆగ్రహం

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇసుక రవాణా విషయంలో ఎంపీపీ యార సుజాత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. ఆదివారం నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల అనంతరం తహసీల్దార్ జాలి సునీత ఆధ్వర్యంలో కార్యాలయంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు తేనేటి విందు, మిఠాయి పంపిణీ కార్యాక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ఇసుక పరిమిషన్ ప్రస్థావన తీసుకువచ్చి మాట్లడుతున్న క్రమంలో ఎంపీపీ యార సుజాత తీవ్ర ఆగ్రహంతో అసహనానికి గురై ఆర్‌ఐ సురేందర్‌రెడ్డిపై దురుసుగా ప్రవర్తించి కుర్చీని నేట్టివేసి ఆగ్రహంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ విషయంపై ఎంపీపీ సుజాతను వివరణ కోరగా.. గ్రామంలోని కొందరూ ఇంటి నిర్మాణం కోసం ఇసుక కావాలని కోరగా ఎస్సైకి సమాచారం ఇచ్చి ఇసుక తీసుకెళ్తున్న క్రమంలో చరవాణిలో మమ్మల్ని మీకు ఎవరు పరిమిషన్ ఇచ్చారంటూ ఆర్‌ఐ మమ్మల్ని అడగడం బాధ అనిపించిదన్నారు. ఏలాంటి పర్మిషన్లు లేకుండానే కొందరూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిని అధికారులు పిట్టించుకోవడం లేదని తెలిపారు. ఎవరో తెలియని వ్యక్తి తన్నై ఫిర్యాదు చేస్తే ఆర్‌ఐ మమ్మల్ని తప్పుపట్టిన తీరు సరికాదన్నారు. ఈ విషయంపై తహసీల్దార్ సునీతను వివరణ కోరగా.. ఎంపీపీ ప్రవర్తించిన తీరు సరికాదన్నారు. తాము ఏమైన తప్పు చేసి ఉంటే పైఅధికారులకు ఫిర్యాదు చేయాలి లేదా ఏద్దైన ఉంటే కూర్చొని మాట్లాడాలని అన్నారు. అంతేకాని అధికారులపై దురుసుగా ప్రవర్తించడం సరైందికాదన్నారు. తమకు అందరూ సమానమే ఎవరిని తక్కువ చేసి చూడడం లేదని తెలిపారు.

ములుగు: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ విజయభాస్కర్



వెంకటాపురం(కె): జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



ఎస్ఎస్ తాడ్వాయి: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్



ఏటూరునాగారం: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అంతటి విజయ



తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

ములుగు: రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది ఘనంగా నిర్వహించుకున్నారు. డివిజనల్ రెవెన్యూ కార్యాలయంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ విజయభాస్కర్, జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్ఓ అప్పయ్య, జిల్లా కోర్టులో జడ్జి సూర్య చంద్ర కళ జెండా ఆవిష్కరించి గీతాలాపన చేశారు.

వెంకటాపురం(కె): మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాయలంలో తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, ప్రాథమిక సొసైటీ కార్యాలయంలో అధ్యక్షుడు చిడెం మోహన్‌రావు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ గుంటక నర్సింహారావు జెండాలను ఎగురవేశారు. ఈకార్యక్రమాల్లో వెంకటాపురం జెడ్పీటీసీ పాయం రమణ, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, ఎంపీటీసీలు గార్లపాటి రవి, కొండపర్తి సీతదేవి, పిల్లారి శెట్టి మురళి, నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, చిడెం రవి కుమార్ ఉన్నారు

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ల్లో ఏఎస్సై చింత నారాయణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గొంది వాణిశ్రీ, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ పోరిక జైసింగ్, పీహెచ్‌సీలో వైద్యాధికారి అడెపు చిరంజీవి జెండాలను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లా ఎంపీడీఓ సుమనావాణి, ఎండీ దిలావర్‌ఖాన్ పాల్గొన్నారు.

ఏటూరునాగారం: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అంతటి విజయ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీలో కార్యదర్శి రమాదేవి, జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం సాంబశివరావు, పోలీస్‌స్టేషన్ లో ఏఎస్సై మహేష్ తదితరులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో జెడ్పీకోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు చిటమట రఘు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ చెన్నూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహారావు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్, మండల ఉపాధ్యక్షుడు ఎండీ రియాజ్, వీసం నర్సయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, లాల్ మహ్మద్, టౌన్ అధ్యక్షుడు ఎండి సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట: రాష్ట్ర ఆవతరణ దినోత్సవం మండల పరిషత్ కార్యాలయంలో, చల్వాయి 5వ బెటాలియన్‌లో నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, 5వ బెటాలియన్‌లో అడిషనల్ కమాండంట్ ఎస్ పెద్దబాబు జెండాను ఎగురవేశారు. మండలంలోని కార్యాలయాలు అన్నింటిలోను రాష్ట్ర ఆవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

భూపాలపల్లి అర్బన్: తెలంగాణ రాష్ట్ర అవరణ దినోత్సవాన్ని జిల్లా కోర్టు కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ జడ్జిలు జయరాంరెడ్డి, రాంచందర్ రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, మహేందర్, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.



ములుగు: జెండాకు వందనం చేస్తున్న డీఎంహెచ్ఓ అప్పయ్య

మొగుళ్లపల్లి: మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యార సుజాత, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీత, ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యాధికారి డా.నాగరాణి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై అశోక్, మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయల్లో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల ప్రత్యేక అధికారులు, బస్టాండ్ ఆవరణలో ఆయా పార్టీల అధ్యక్షులు, పాఠశాలల్లో ప్రదానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు.

మల్హర్: మండల కేంద్రమైన తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీకుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మల్హల్‌రావు, కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నరేష్, గ్రామ పంచాయతీలల్లో కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రేగొండ(కొత్తపల్లిగోరి): రేగొండ, కొత్తపల్లిగోరి మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పున్నం లక్ష్మీ, తహసీల్దార్ కార్యాలయాలలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, వీరభద్రం, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రవికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.

చిట్యాల: మండల వ్యాప్తంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎండి.ఖాజా మోహియొద్దీన్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ దావు వినోద, సివిల్ ఆస్పత్రిలో డాక్టర్ తిరుపతి, ఐకేపీ కార్యాలయంలో అధ్యక్షురాలు ఉమాదేవి, వ్యవసాయ మార్కెట్‌లో సూపర్‌వైజర్ ఆడెపు రాజేందర్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు తిరుపతి, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రమేష్, పోలీస్ స్టేషన్‌లో సీఐ మల్లేష్, కాకతీయ హైస్కూల్‌లో రాజ్ మహ్మద్‌లు జాతీయ జెండాను ఎగరవేశారు.

కాటారం: మండలంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వమించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తహసీల్దార్ నాగరాజు, సీఐ నాగార్జునరావు, ఎస్సై మ్యాక అభినవ్, ఎంపీడీఓ బాబు, ఎంపీఓ ఉపేంద్రయ్య, ఆర్‌ఐ వెంకన్న, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: కాళేశ్వరంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయజెండాను ఆదివారం ఎగురువేశారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు తదితర కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు.

టేకుమట్ల: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.



ములుగు: జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి సూర్యచంద్ర కళ



ములుగు: జెండాకు వందనం చేస్తున్న ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి



చల్వాయిలో జెండా ఎగురవేస్తున్న అడిషనల్ కమాండెంట్ పెద్ద బాబు



ములుగు: కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



వెంకటాపురం(కె): బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



ఏటూరునాగారం: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



గోవిందరావుపేట: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి

అభివృద్ధి దిశగా అడుగులు



బోనాలు, బతుకమ్మలతో ర్యాలీగా వెళ్తున్న మహిళలు

● జీఎం హబీబ్‌హుస్సేన్

భూపాలపల్లి అర్బన్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత సింగరేణి సంస్థ ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ తెలంగాణ అభివృద్ధికి పున:రంకితం అవుతుందని ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ హబీబ్‌హుస్సేన్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం ఏరియాలోని సింగరేణి మైన్స్‌రెస్క్యూ స్టేషన్ ఆవరణంలో ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏరియా సింగరేణి జీఎం హాజరై మాట్లాడారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తితో పాటు విద్యుత్ ఉత్పత్తిలోను గణనీయమైన అభివృద్ధిని సాధిస్తుందన్నారు. దేశంలోని ఇతర ప్రభుత్వ సంస్థలకు మార్గదర్శంగా నిలుస్తూ ముందుకు పోతున్నట్లు తెలిపారు.

జాతీయ పతాకావిష్కరణ

తెలంగాణ ఆవిర్బా దినోత్సవం సందర్బంగా జీఎం కార్యాలయంలో జీఎం హబిబ్‌హుస్సేన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుంచి తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ, బోనాలు, పీరీల మధ్య దూంధాం పాటలతో నృత్యాలు చేస్తూ జీఎం కార్యాలయం వరకు తెలంగాణ ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలోనే తెలంగాణ తల్లి విగ్రహానికి ఏరియా జీఎం హబిబహుస్సెన్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. జీఎం, అధికారులు తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూల వేసినివాళులర్పించారు. అనంతరం అంబేడ్కర్, జయశంకర్‌ల విగ్రహాలకు పూలమాలలు వేశారు. సింగరేణి అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది, సేవా సమితి మహిళలు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ర్యాలీ గండ్ర సత్యనారాయణరావు హజరై ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో అధికారులు కవీంద్ర, వెంకటరామిరెడ్డి, తుకారాం, సురేఖ, కార్మిక సంఘాల నాయకులు బుచ్చయ్య, రమేష్, సేవా సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జీఎం



బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే గండ్ర

పూర్వవిద్యార్థుల సమ్మేళనం



దుగ్గొండి : తిమ్మంపేట హైస్కూల్‌లో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

నర్సంపేట రూరల్ : నర్సంపేటలోని న్యూ శ్రీ రఘు పబ్లిక్ స్కూల్‌కు చెందిన 2003-04 విద్యాసంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు మహేశ్వరంలోని గ్రీన్ రిసార్ట్స్‌లో ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. అనంతరం తమకు విద్యాబోధన అందించిన నాటి ఉపాధ్యాయులను పూలబొకేలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు అనంతుల రమేశ్, రవీందర్, అశోక్, అర్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని తిమ్మంపేటలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 2006-07 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఘనంగా సమ్మేళనం నిర్వహించారు. నాటి తరగతి గదులను సందర్శించి స్నేహితులతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. కష్టాల్లో ఉన్న సహచరులను ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. చిన్ననాటి గురువులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో మోడెం సాగర్, కత్తి రఘు, సతీశ్, తిరుపతి, అశోక్, నరేశ్, భిక్షపతి, నాగేంద్రబాబు, వినోద్, విష్ణు, ప్రసాద్, మనోజ్, మహేందర్, అజయ్, ప్రశాంత్, నవీన్, ప్రియాంక పాల్గొన్నారు.



నర్సంపేట రూరల్ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వవిద్యార్థులు

కుమారస్వామి ఆశయాలను కొనసాగించాలి

నర్సంపేట : వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు మారెపల్లి కుమారస్వామి ఆశయాలను కొనసాగించాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు కోరారు. పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఆదివారం కుమారస్వామి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్బంగా కుమారస్వామి చిత్రపటానికి సమ్మయ్య, బాబు, తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సమ్మయ్య, బాబు మాట్లాడారు. కుమారస్వామి వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అనేక పోరాటాలు నిర్మించారని చెప్పారు. కుమారస్వామిని గూండాలు హతమార్చడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి, నాయకులు బోళ్ల సాంబయ్య, శారత, సదయ్య ఉన్నారు.



నివాళులర్పిస్తున్న సమ్మయ్య, నాయకులు

బాధిత కుటుంబాలకు పరామర్శ

చిట్యాల: మండలంలోని ఒడితల గ్రామానికి చెందిన మేరుగు పద్మ, మండల కేంద్రానికి చెందిన బుర్ర వెంకటలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను మండల ఫొటో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చింతల రమేష్, కట్కూరి రమేష్‌తో పాటు యూనియన్ సభ్యులు ఆదివారం పరామర్శించారు. యూనియన్ కోశాధికారి మాచర్ల సంజీవ్, సభ్యులు సరిగొమ్ముల రాజేందర్, గుర్రపు తిరుపతి, మ్యాదరి సునీల్, లక్ష్మీ నరసింహారాజు, కట్కూరి రాజు, తదితరులు ఉన్నారు.



పరామర్శిస్తున్న యూనియన్ నాయకులు